

'రైల్వే' నేరాలపై పటిష్ట చర్యలు

రైల్వే సంబంధిత దొంగతనాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ మురళీకృష్ణ సూచించారు. 8లో



యోగాలో విద్యార్థి సత్తా

నేషనల్ యోగా ఆన్‌లైన్ ఛాంపియన్ షిప్‌లో నర్సీపట్నం గురుకుల విద్యార్థి అదిత్య రుత్విక్ మూడో స్థానంలో నిలిచాడు. 8లో



మెరుగైన తపాలా సేవలే లక్ష్యం

ప్రజలకు మెరుగైన తపాలా సేవలను అందించడమే లక్ష్యంగా చిత్తశుద్ధితో సిబ్బంది పనిచేయాలని రాములు ఆదేశించారు. 8లో

పశు వైద్యానికి పెద్ద పీట

- ఏడు నియోజకవర్గాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలు
- సకాలంలో పరీక్షలు
- సత్ఫలితాలిస్తున్న పశువుల ల్యాబొరేటరీలు

నర్సీపట్నం: పాడి పశువుల ఆరోగ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. మూగజీవాలకు సత్వరవైద్యసేవలు అందించేందుకు పలు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా పశువుల్లో వచ్చే వ్యాధుల నిర్ధారణ కోసం డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. ఈ ల్యాబ్‌ల ఏర్పాటుతో గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు తదితర మూగజీవాల ఆరోగ్యానికి భద్రతతో పాటు పోషకులకు భరోసా కలిగింది. మూగజీవాల్లో వచ్చే వ్యాధుల నిర్ధారణకు ప్రభుత్వం కానిస్టిట్యుయెన్సీ యానిమల్స్ డిసీజ్ డయాగ్నసిస్ లేబొరేటరీలను అగ్రిల్యాబ్‌లకు అనుసంధానంగా ఏర్పాటు చేసింది. జిల్లాలో నర్సీపట్నం, అనకాపల్లి, చోడవరం, పాయకరావుపేట, సబ్బవరం, వడ్డాది, యలమంచిలిలో ఒక్కొక్కటి చొప్పున ఏడు ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. పక్కా భవనాల్లో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేసి పరీక్షలు చేస్తున్నారు. పశు సంవర్ధకశాఖ అధికారుల పర్యవేక్షణలో ల్యాబ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతి ల్యాబ్‌కు టెక్నీషియన్, అసిస్టెంట్ టెక్నీషియన్, అటెండరును కేటాయించారు. 2022–23లో జిల్లాలో లక్ష్యానికి మించి 17,484 పరీక్షలు నిర్వహించగా, ఈ ఏడాది 5,219 పరీక్షలు నిర్వహించి మూగజీవాలకు వైద్య సేవలు అందించారు.

తరచూ వచ్చే వ్యాధులు

పాడిపశువులు అనోప్లాస్మా, చర్మ సంబంధ వ్యాధులు, పాదుగు వాపు, పారుడు వ్యాధి, బ్లాటంగ్, ఏలికపాములు, మూగబంతి వ్యాధుల బారిన పడుతుంటాయి. ఇటీవల పశువులకు లంపీస్కిన్ చర్మవ్యాధి అధికంగా కనిపిస్తోంది. ముందే పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం ద్వారా వ్యాధులను నిర్మూలించవచ్చని పశువైద్యులు తెలిపారు.

ఏఏ పరీక్షలు చేస్తారంటే..

మూగజీవాలకు వచ్చే వ్యాధుల నిర్ధారణ పరీక్షల కోసం ప్రభుత్వం అత్యాధునిక పరికరాలతో ల్యాబ్‌లను అందుబాటులోకి తెచ్చింది. ల్యాబ్‌ల్లో పశుల మూత్రం, పేడ, రక్తం, పాలు, గర్భకోశ వ్యాధి పరీక్షలు చేస్తున్నారు. ముక్కు నుంచి కారే నీటిని కూడా పరీక్షిస్తున్నారు. ఈ పరీక్షలకు ప్రైవేట్‌గా రూ.150 నుంచి రూ.200 ఖర్చు అవుతుంది. రైతులకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే పరీక్షలు నిర్వహిస్తోంది. పశువుల వ్యాధి నిర్ధారణకు సేకరించిన శాంపిల్స్‌కు బ్యాక్టీరియా సోకకుండా ఇంక్యుబేటర్ పరికరంలో భద్రపరుస్తున్నారు. ఆటో క్లెయిర్‌తో పరికరాలను వేడి నీటితో శుభ్రం చేసి మూగజీవాలకు సేవలు అందిస్తున్నారు.



నర్సీపట్నంలో వ్యాధి నిర్ధారణ కేంద్రం



గేదె నుంచి రక్తనమూనాను సేకరిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్



శాంపిల్స్‌ను పరీక్షిస్తున్న ల్యాబ్ సిబ్బంది

జిల్లాలో మూగజీవాల వివరాలు

ఆవులు	గేదెలు
1,85,096	2,50,402
గొర్రెలు	మేకలు
1,61,641	1,80,976
కోళ్లు 33,66,524	

2023-24లో ఇప్పటి వరకు చేసిన పరీక్షలు

ల్యాబొరేటరీలు	చేసిన పరీక్షలు
అనకాపల్లి	665
చోడవరం	816
నర్సీపట్నం	566
పాయకరావుపేట	663
సబ్బవరం	521
వి.మాడుగుల	732
యలమంచిలి	546

సద్వినియోగం చేసుకోవాలి



ఇది వరకు వ్యాధి నిర్ధారణ పరీక్షకు శాంపిల్స్ సేకరించి విశాఖపట్నం పంపించాల్సి వచ్చేది. వ్యాధి నిర్ధారణ పరీక్షల ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పట్టేది. ప్రభుత్వం ప్రతినియోజకవర్గానికి వ్యాధి నిర్ధారణ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం వెనువెంటనే పరీక్షలు చేసి ఫలితాలు ఇస్తున్నాం. వ్యాధి నిర్ధారణ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి.

– డాక్టర్, డబ్ల్యూడబ్ల్యూ. రాంబాబు, ఏడీ, పశుసంవర్ధకశాఖ, నర్సీపట్నం

పశువులకు ఎంతో మేలు



ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యాధి నిర్ధారణ ల్యాబ్ ఎంతో ఉపయోగకరంగా ఉంది. రక్త నమూనాలను తీసుకెళ్లిన గంటలోపే వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు. వ్యాధిని వెంటనే గుర్తించి, వైద్యుల సలహాల మేరకు మందులు వాడడంతో పశువులకు మేలు జరుగుతుంది.

– రాయపురెడ్డి సత్తిబాబు, పాడిరైతు, చినబొడ్డేపల్లి

పరిశ్రమల అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు

- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి

తుమ్మపాల: జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రభుత్వం కల్పించే రాయితీలు, తోడ్పాటు గురించి వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం తరపున అందించే ప్రోత్సాహకాల మంజూరు కోసం సబ్ కమిటీని ఏర్పాటు చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఏపీఐఐసీలో పరవాడ వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు విషయమై అధికారులు, పారిశ్రామికవేత్తలు విన్నవించగా ఏపీఈపీడీసీఎల్ సీఎండీతో మాట్లాడతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు గత సమావేశంలో లేవనెత్తిన అంశాల్లో తీసుకున్న చర్యలపై జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీధర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ మెంబర్ నదియా, ఏపీఐఐసీ జెడ్ఎం త్రినాథ్, డీపీవో శిరీషారాణి, డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ, అగ్నిమాపకశాఖ అధికారి, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

వచ్చే నెల నుంచి పీహెచ్‌సీల్లో కుటుంబ సంక్షేమ ఆపరేషన్లు

- డీఎంహెచ్‌వో హేమంత్



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో హేమంత్

మాకవరపాలెం: కోవిడ్ కారణంగా పీహెచ్‌సీల్లో నిలిపివేసిన కుటుంబ సంక్షేమ ఆపరేషన్లను వచ్చేనెల నుంచి పునఃప్రారంభించనున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్ తెలిపారు. నెలకు ఒకసారి వీటిని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. మాకవరపాలెం పీహెచ్‌సీని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమీక్షించారు. సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపరుచుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో 14 పీహెచ్‌సీల్లో అదనపు భవనాలను నిర్మిస్తున్నట్టు చెప్పారు. వీటి నిర్మాణానికి ఒక్కో పీహెచ్‌సీకి రూ.9.8 లక్షల చొప్పున మంజూరైనట్టు తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు నిర్మిస్తున్న విలేజ్ హెల్త్ క్లినిక్‌లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సీతారామలక్ష్మి, సీహెచ్‌వో రమేష్, ఎంపీహెచ్‌వో జాన్సన్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా తయారీ



ఓటు నమోదుపై గృహిణితో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

అనకాపల్లిటౌన్: ఓటరు జాబితాను పారదర్శకంగా తయారు చేయాలని ఆర్డీవో ఎ.జె.చిన్నికృష్ణ తెలిపారు. పట్టణంలో 80, 81, 82, 83 వార్డులతో పాటు మండలంలో వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి గ్రామాల్లో బుధవారం ఇంటింటికీ వెళ్లి ఓటరు సర్వే, జాబితాలో చేర్పులు, మార్పులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు తొలగింపు విషయంలో బీఎల్వోలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీరామ్మూర్తి, బీఎల్వోలు పాల్గొన్నారు.

పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల గడువు పెంపు

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ డిప్లమా, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల గడువును ఈనెల 28 తేదీ వరకు పొడిగించినట్టు ప్రవేశాల సంచాలకుడు ఆచార్య డి.ఎ.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సాయంకాలం నిర్వహించే ఏడాది వ్యవధి గల పీజీ డిప్లమా ఇన్ యోగా.. డిప్లమా కోర్సులైన లలిత సంగీతం, ఆధ్యాత్మిక సంగీతం, కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం, తాళవాయిద్యాలలో మృదంగం, ఘటం, కంజీర.. ఆరు నెలల వ్యవధి గల డిప్లమా కోర్సుల్లో యోగా, ఫ్రెంచ్, జర్మన్, జపనీస్, ఫొటోగ్రఫీ, కొరియన్ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి గల వారు ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తులను పెదవాల్తేరులోని ప్రవేశాల సంచాలకుల కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ నెల 29న ఉదయం 10 గంటలకు పీజీ డిప్లమా కోర్సులకు, మధ్యాహ్నం 2 గంటలకు డిప్లమా కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తారు.

నేటి నుంచి కనకమహాలక్ష్మి ఆలయంలో శ్రావణం పూజలు

డాబాగార్డెన్స్(విశాఖ): బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15వ తేదీ వరకు ప్రతి రోజూ శ్రావణ లక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 8.45 గంటలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సామూహిక ప్రత్యేక పూజలను ప్రారంభించనున్నారని ఆలయ ఈవో శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు, శ్రావణమాసం ప్రతి శుక్రవారం ఉదయం 8 నుంచి 9, 9.30 నుంచి 10.30 గంటల వరకు పూజలు జరుగుతాయన్నారు. పూజలో పాల్గొనే దంపతులు రూ.400 చెల్లించాలని తెలిపారు.

18 నుంచి యోగా తరగతులు

ఏయూక్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి జనరల్ యోగా, స్థూలకాయ నివారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు సెంటర్ సంచాలకుడు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

సుజల స్రవంతి పనులు వేగవంతం

- అధికారులతో పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమీక్ష



అధికారులతో సమీక్షలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, చిత్రంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, సుజల స్రవంతి ప్రత్యేక ఉపకలెక్టర్ రమామణి

సాక్షి,అనకాపల్లి: జిల్లాలో సుజల స్రవంతి పనులు మరింత వేగవంతం చేయాలని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 1,876 ఎకరాల్లో 1,205 ఎకరాలు జిరాయితీ భూమి ఉందన్నారు. అనకాపల్లి, కశింకోట, సబ్బవరం మండలాల పరిధిలో మొత్తం 22 గ్రామాలకు చెందిన భూమిని సమీకరించాలని ఆదేశించారు. ఆరిపాక, నల్లరేగు పాలెం, కొండుపాలెం గ్రామాల్లో వెంటనే పని ప్రారంభించాలని సూచించారు. నిర్వాసిత రైతులకు పరిహారం దాదాపు రూ.90 కోట్లు వరకు ఉన్నట్టు బాబూ జగ్జీవన్ రామ్ సుజల స్రవంతి ప్రత్యేక ఉపకలెక్టర్ కె.రమామణి మంత్రి దృష్టి తీసుకొచ్చారు. తక్షణమే ఈ విషయం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టి తీసుకెళతానన్నారు. కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి మాట్లాడుతూ.. సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలని, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొత్తం భూమిలో 1,025 ఎకరాలు జిరాయితీ, 476 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలింది అటవీ భూమిగా గుర్తించినట్టు తెలిపారు. సేకరించిన భూమిలో పనులు వేగంగా చేయాలని, మిగిలిన భూమిని సేకరించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్ల వ్యవస్థ మరింత బలోపేతం

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు
- తారువలో సచివాలయ కన్వీనర్లతో సమావేశం రేపు



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లందరికీ బీమా సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. తారువ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తమ పార్టీ అధినాయకత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. ఈక్రమంలోనే మాడుగుల నియోజకవర్గం పరిధిలోని వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లతో తారువలో శుక్రవారం ఉదయం సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, నాలుగు మండలాల్లోని కన్వీనర్లు తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డు, ఫొటోతో హాజరు కావాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకుటి అప్పారావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, మండల మహిళా అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విపక్షాల విష ప్రచారాన్ని తిప్పికొడదాం



జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులను సన్మానిస్తున్న బొడ్డేడ ప్రసాద్, కన్నబాబురాజు



మాట్లాడుతున్న పార్టీ జిల్లాఅధ్యక్షుడు బొడ్డేడ

- బీమా నమోదుతో సచివాలయ కన్వీనర్లకు భరోసా
- సచివాలయ కన్వీనర్ల సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ

యలమంచిలి/నర్సీపట్నం : చంద్రబాబుకు అధికారం కట్టబెట్టాలని పవన్ కల్యాణ్ ఉవ్విళ్లూరుతున్నారని, అది ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ స్పష్టం చేశారు. యలమంచిలి, నర్సీపట్నంలలో బుధవారం వేర్వేరుగా నిర్వహించిన సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పచ్చ పత్రికలు చేసే విష ప్రచారాన్ని సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలని కన్వీనర్లు, గృహసారథులకు సూచించారు. టీడీపీ హయాంలో అవినీతి, అక్రమ వ్యవహారాలపై పల్లెత్తు మాటాడని పవన్, ప్యాకేజీలకు అమ్ముడుపోయి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నవరత్న పథకాలతో అవినీతి రహిత పాలన అందిస్తుండటాన్ని చూసి, ఓర్వలేకే తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు వైఎస్సార్‌సీపీ బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. కార్యకర్తలకు తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.

ఎమ్మెల్యేలు యూవీ రమణమూర్తిరాజు, పెట్ల ఉమాశంకర్ గణేష్‌లు మాట్లాడుతూ పార్టీ తరఫున సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లకు బీమా సదుపాయం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మంత్రి అమర్‌నాథ్ భూకబ్జాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు నిరూపించలేక, అడ్డగోలుగా మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్‌ను ప్రజలు చీదరించుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిశీలకుడు రొంగలి జగన్నాథం మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో ఈ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీలు బోదెపు గోవింద్, గొట్టిముక్కల శ్రీనుబాబు, కోన సంధ్యారాణి లచ్చన్నాయుడు, జెడ్పీటీసీలు ధూళి నాగరాజు, పెంటకోట స్వామి సత్యనారాయణ, సేనాపతి సంధ్యారాణి రాము, లాలం రాంబాబు, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు బొద్దపు యర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, దేశంశెట్టి శంకరరావు, ఆడారి అచ్చియ్యనాయుడు, పిన్నమరాజు రాధ, సుందర సుబ్బరాజు వర్మ, కిశోర్‌రాజు, సచివాలయ కన్వీనర్లు కర్రి శివ, వీసం వాసు, ఉమ్మిడి రామకృష్ణ, రాజాన విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు అద్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు రాజాన మహాలక్ష్మి పాల్గొన్నారు.

రేంజ్ పరిధిలో 17 మంది ఎస్‌ఐలకు పదోన్నతి

దొండపర్తి (విశాఖ): విశాఖ రేంజ్ పరిధిలో 17 మంది ఎస్‌ఐలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు డీఐజీ హరికృష్ణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విశాఖలో ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న ననపల ఖగేశ్వరరావు, రెయ్యి సోమేశ్వరరావు, చొల్లంగి వెంకటరావు, ఆడారి సంతోష్‌కుమార్, చింతా వాసునాయుడు, మీసాల చంద్రమౌళిలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది. అనకాపల్లి జిల్లాకు చెందిన జి.దివాకర్ వాయునందనరావు, వి.చక్రధరరావు, నర్సీపట్నం టౌన్‌లో ఎస్‌ఐగా ఉన్న గొల్లంగి గోవిందరావు, బుచ్చయ్యపేట స్టేషన్ ఎస్‌ఐ కంచరపు కుమారస్వామిలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి దక్కింది. విజయనగరం పీటీసీలో ఉన్న కోట సురేష్, సువ్వరు షణ్ముఖరావు, శ్రీకాకుళం జిల్లా గార స్టేషన్‌లో ఉన్న నందికొళ్ల కామేశ్వరరావులకు పదోన్నతి లభించింది. అదే విధంగా ఇంటెలిజెన్స్‌లో విభాగంలో ఉన్న సూర అమ్మినాయుడు, గింద్రి దాలిబాబు, సీఐడీలో ఉన్న ననబోయిన శ్రీనివాస్, నవరపు రమేష్‌లకు ఇన్‌స్పెక్టర్లుగా ప్రమోషన్ లభించింది.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో

కలెక్టర్ సుడిగాలి పర్యటన



బమ్మిడికలొద్దులో లేటరైట్ తవ్వకాలను పరిశీలించి వస్తున్న కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఇతర అధికారులు

- లేటరైట్ నిక్షేపాలు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

నాతవరం: మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి సుడిగాలి పర్యటన చేశారు. లేటరైట్ తవ్వకాలకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో కేసుకు సంబంధించి కలెక్టరు బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఎత్తైన కొండలపైన పరిశీలన జరిపారు. మండలంలోని సుందరకోట పంచాయతీ శివారు బమ్మిడికలొద్దు గ్రామ సమీపంలో జర్తా లక్ష్మణరావు అనే వ్యక్తికి 121 హెక్టార్లలో లేటరైట్ తవ్వకాలకు గత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అనుమతులు ఉండడంతో ఈప్రాంతంలో లేటరైట్ తవ్వకాలు జరిపారు. నిబంధనలు ఉల్లఘించి అడవుల్లో భారీ వృక్షాలు అక్రమంగా నరికి రోడ్డు వేశారని గునుపూడికి చెందిన కొండ్రు మరిడయ్య అనే వ్యక్తి 2021 జూన్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు 2021 ఆగస్టులో ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి లేటరైట్ తవ్వకాలు చేసిన ప్రదేశాన్ని ఫిర్యాదుదారుడు సమక్షంలో స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అప్పట్లో చేసిన ఈ తనిఖీలు నిబంధనలు ప్రకారం జరగలేదని పేర్కొనడంతో మళ్లీ బుధవారం కలెక్టరు రవి పట్టాన్‌శెట్టి ఆధ్వర్యంలో అటవీ, మైనింగ్, కాలుష్యనియంత్రణ, రెవెన్యూశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేశారు. లేటరైట్ తవ్వకాలకు దరఖాస్తు దారుడికి ఎంత విస్తీర్ణంలో అనుమతులు ఇచ్చారు, అనుమతులు ఉన్న మేరకే తవ్వకాలు జరిపారా ? లేదా అదనంగా తవ్వకాలు చేశారనేది సర్వేయర్లు సమక్షంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పేర్కొన్న అంశాలను ఫిర్యాదుదారుడు మరిడయ్య సమక్షంలో కలెక్టరు పరిశీలించారు. అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పేర్కొన్న అంశాలపై స్వయంగా తనిఖీ చేశానన్నారు.

రికార్డులు పరిశీలన చేస్తేనే నిబంధనలు అతిక్రమించారో లేదో తెలుస్తుందని చెప్పారు. లేటరైట్ నిక్షేపాలు ఉన్న ప్రాంతం అనకాపల్లి, కాకినాడ జిల్లాల సరిహద్దులో ఉందన్నారు. రెండు జిల్లాల అధికారులు ఆ రికార్డులు పరిశీలించవలసి ఉందని తెలిపారు. అనంతరం ఫిర్యాదుదారుడు మరిడయ్య చెప్పిన విషయాలను కలెక్టరు విన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలపై ఎన్జీటీకి నివేదిక పంపిస్తానన్నారు. కలెక్టరు వెంట నర్సీపట్నం ఆర్డీవో జయరామ్, జిల్లా మైనింగ్ అధికారి సుబ్బారాయుడు,మైనింగ్ అధికారి నాగిరెడ్డి, జాయింట్ డైరెక్టరు పి.సురేష్‌బాబు,డీఎఫ్‌వో రాజారావు,తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యలను కలెక్టర్‌కు వివరిస్తున్న ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి సర్పంచులు

కలెక్టరు దృష్టికి గిరిజనుల సమస్యలు

సరుగుడు, సుందరకోట పంచాయతీల పరిధిలో ఉన్న 16 గిరిజన గ్రామాల్లో ప్రధాన సమస్యలను ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి సర్పంచులు కొండపల్లి రాజులు, బి.గంగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు, రోడ్లు, విద్యుత్,అటవీ హక్కు పత్రాలు, సెల్ సిగ్నల్స్ తదితర సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల సొంత భవనాలకు నిధులు మంజూరు చేయాలన్నారు, కలెక్టరు మాట్లాడుతూ గ్రామాలకు మట్టిరోడ్లు వేస్తామని, గ్రావిటీ పథకంలో తాగునీటి సమస్య తీరుస్తానన్నారు. సుందరకోట శిరిపురం ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలు విడతల వారీగా పరిష్కరిస్తానన్నారు.

ఆకస్మికంగా పాఠశాల తనిఖీ

రామన్నపాలెంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి నోట్ పుస్తకాలను స్వయంగా పరిశీలించారు ప్రభుత్వం ఇచ్చిన డిజిటల్ మెటీరియల్‌ను స్వయంగా పరిశీలించారు.ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో శిథిలావస్థలో ప్రమాదకరంగా ఉన్న పాత భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

క్లుప్తంగా

ఎస్‌ఐ పాపినాయుడుకు గ్యాలంట్రీ మెడల్ ప్రదానం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నుంచి గ్యాలెంట్రీ మెడల్ అవార్డు అందుకుంటున్న ఎస్సై పాపినాయుడు

యలమంచిలి : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా యలమంచిలి పట్టణ ఎస్సై కెల్లా పాపినాయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా గ్యాలంట్రీ మెడల్ అందుకున్నారు. గతంలో ఏజెన్సీలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో విశేష సేవలందించినందుకు గాను ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా యలమంచిలి పట్టణ స్టేషన్ సిబ్బంది ఆయనను అభినందించారు.

పొక్లెయిన్‌ను ఢీకొట్టిన ఆటో

- ఇద్దరికి గాయాలు

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి హైవే కూడలి వద్ద బుధవారం రోడ్డుపై తుని వైపు వెళుతున్న పొక్లెయిన్‌ను వెనుక నుంచి అటుగా ప్రయాణికులతో వెళుతున్న ఆటో ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108లో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ఘటనకు సంబంధించి తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పట్టణ ఎస్‌ఐ కె.పాపినాయుడు తెలిపారు.

యువ క్రికెటర్లకు చక్కటి అవకాశం ఏపీఎల్

- ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శరత్‌చంద్రరెడ్డి
- అట్టహాసంగా ఆంధ్ర ప్రీమియర్ లీగ్–2 ఆరంభం



విన్నర్ ట్రోఫీని వేదికవద్దకు తీసుకువస్తున్న రషీద్



రన్నరప్ ట్రోఫీని తీసుకువస్తున్న రికీబుయ్



ప్రసంగిస్తున్న మంత్రి అమర్‌నాథ్



పోటీలను ప్రారంభిస్తున్న హీరోయిన్ శ్రీలీల

విశాఖ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెటర్లు ప్రతిభను ప్రదర్శించేందుకే ఏపీఎల్ ప్లాట్‌ఫాం కానుందని ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శరత్‌చంద్రరెడ్డి పేర్కొన్నారు. బీసీసీఐ సహకారంతో ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌ను బుధవారం వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తరఫున పలు కేటగిరిల్లో యువ క్రీడాకారులు ఆడుతున్నారని.. వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహించడమే ఏపీఎల్ ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ అక్టోబర్ 2 నుంచి ఏపీలోని ప్రతీ గ్రామ, వార్డులో ఔత్సాహిక ఆటగాళ్లను ప్రోత్సహించే విధంగా 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారన్నారు. ఈ పోటీల్లో 15 వేలకు పైగా జట్లు ఎంపిక చేసిన క్రీడల్లో పోటీపడనున్నాయన్నారు. తొలుత అతిథిగా హాజరైన సినీ నటి శ్రీలీల ఆయా జట్ల ఫ్రాంచైజీ అధినేతలు, కెప్టెన్లతో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ కార్యక్రమంలో వీడీసీఏ అధ్యక్షుడు, కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ మేయర్



అవుట్ అప్పీల్ చేస్తున్న బెజవాడ టైగర్స్ జట్టు

హరివెంకటకుమారి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ఫెర్రర్, ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథరెడ్డి, ఉపాధ్యక్షుడు రోహిత్‌రెడ్డి, ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. కోస్టల్ రైడర్స్–బెజవాడ టైగర్స్ జట్ల మధ్య పోరుతో ఈ సీజన్ ఆరంభమైంది. శరత్‌చంద్రరెడ్డి టాస్ వేశారు. ఏపీఎల్ సీజన్–2 ఆరంభ మ్యాచ్‌లో బెజవాడ టైగర్స్ జట్టుపై కోస్టల్ రైడర్స్ 12 పరుగుల తేడాతో విజయం సాధించి శుభారంభం చేసింది.



స్వీప్ షాట్ కొడుతున్న కోస్టల్ రైడర్ బ్యాటర్

అభిమానుల సందడి

ఏపీఎల్–2 సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత విజేతలకు అందించే ట్రోఫీతో ఆరుజట్ల ఫ్రాంచైజీ యజమానులు, కెప్టెన్లు ఫొటో సెషన్ నిర్వహించారు. సినీ నటి శ్రీలీల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఐపీఎల్ తరహాలో చీర్‌గాళ్స్ సైతం బౌండరీలు, వికెట్లు పడినప్పుడు అభిమానులను ఉత్సాహపరిచారు. స్టేడియంలో అభిమానుల సందడి నెలకొంది.



ప్రేక్షకుల కేరింతలు

రాజకీయపార్టీలు బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించాలి

- కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి

తుమ్మపాల: గుర్తింపు పొందిన రాజకీయపార్టీలన్నీ బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించాలని జిల్లా ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ అధికారి, కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్క ఓటరూ జాబితాలో నమోదు కావాలన్నారు. ప్రస్తుతం రూపొందిస్తున్న ఓటర్ల జాబితా వేగంగా పూర్తయ్యేందుకు ప్రతివారం సమీక్ష చేస్తున్నట్టు చెప్పారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ క్షుణమైన పరిశీలనతో జాబితా రూపొందించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి పూర్తి సమాచారం జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నట్టు తెలిపారు. రాజకీయపార్టీలకు ఏమైనా సందేహాలు ఉన్నట్టయితే వెంటనే తన దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. జనాభా ఓటర్లనిష్పత్తి, స్త్రీ, పురుష ఓట్ల నమోదులో వలంటీర్లు పాల్గొనకూడదని చెప్పారు. ఇప్పటి వరకు 890 మంది రెండు చోట్ల నమోదు అయినట్లు గుర్తించామని, 1709 వేరొక చోటకి వెళ్లినట్లు, 9460 మంది మరణించినట్టు గుర్తించగా 23,376 మంది వివరాలు సరిదిద్దాల్సి ఉందని గుర్తించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అనిత, అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం, ఎస్డీసీలు ప్రమీల గాంధీ, అనిత, జ్ఞానవేణి, రామలక్ష్మి, వివిధ రాజకీయపార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

యోగా పోటీల్లో గురుకుల విద్యార్థి సత్తా

నర్సీపట్నం : నేషనల్ యోగా ఆన్‌లైన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నర్సీపట్నం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి అదిత్య రుత్విక్ మూడో స్థానంలో నిలిచాడు. అతను ఏపీ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ నెల 4,5,6 తేదీల్లో నిర్వహించిన ఏడో నేషనల్ లెవల్ ఓపెన్ యోగా ఆన్‌లైన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 12 నుంచి 15 ఏళ్ల విభాగంలో అతను మూడోస్థానం సాధించాడు. చిన్ననాటి నుంచి అతనికి యోగాపై మక్కువ ఎక్కువ. గురువుల ప్రోత్సాహంతో



విద్యార్థి ఆదిత్య రుత్విక్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, సతీష్

మరింత సాధన చేసి, జాతీయ స్థాయిలో రాణించానని రుత్విక్ తెలిపాడు. యోగాలో సత్తాచాటిన అదిత్య రుత్విక్‌ను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి, ఏపీ యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు



నౌకాసనంలో విద్యార్థి అదిత్య రుత్విక్

పుల్లేటి సతీష్, ఉపమాప దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, ఉపాధ్యాయులు సత్తిబాబు రజని, శ్రీదేవి, సిబ్బంది అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు పలు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నామని ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సర్వరోగాలకు యోగా సంజీవినిలా దోహదపడుతుందని, రుత్విక్‌ను ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు యోగాలో రాణించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



విజేతలతో దాడి రత్నాకర్. చిత్రంలో కార్పొరేటర్లు కొణతాల నీలిమ, పీలా లక్ష్మీప్రసన్న

- వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్

అనకాపల్లిటౌన్ : ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. విశాఖ ఉమ్మడి జిల్లా రోలర్ స్కేటింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు కూడా క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి తమ పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా వారిలో పోటీతత్వం పెరిగి ఉన్నతస్థాయి క్రీడాకారులుగా ఎదుగుదలకు దోహదపడుతుందని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదిగినట్లయితే స్పోర్ట్స్ కోటాలో అదనపు మార్కులు కలిసి మంచి సంస్థల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు. క్రీడాకారులకు మానసిక, శారీరక దృఢత్వంతో పాటు గెలుపోటములు తట్టుకునే ఆత్మస్థైర్యం ఉండాలన్నారు. ఈ పోటీల్లో ఆర్‌ఆర్‌ఎస్ క్లబ్ తరఫున హాజరైన ముగ్గురు విద్యార్థినులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. 450 మంది క్రీడాకారులు ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొనగా విశాఖకు చెందిన వోక్‌వ్యాలీ స్కూల్ టీం చాంపియన్‌షిప్ సాధించింది. కశింకోటకు చెందిన సెయింట్‌జాన్స్ స్కూల్ రన్నర్స్‌గా నిలిచింది. స్థానిక లక్ష్మీనారాయణనగర్ స్కేటింగ్ పార్కు వద్ద యూనిక్ రోలర్ స్కేటింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు ఆయన బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ఆయనతో కార్పొరేటర్లు కొణతాల నీలిమ, పీలా లక్ష్మీసౌజన్య బహుమతులు అందించారు. పోటీల నిర్వాహకులైన బీవీ రామకృష్ణ, కోచ్ శ్యామ్‌లను రత్నాకర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వార్డుల ఇన్‌చార్జిలు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శిలపరశెట్టి బాబీ, పార్టీ నేతలు బొడ్డపాటి చినరాజారావు, ఆళ్ల ప్రవీణ్, పీఎస్‌కే నాయుడు, మొల్లి రమణబాబు, పలకా కాసులు, కోటిపల్లి శ్రీను, కోచ్‌లు రాంజీ, ఎస్‌కే నాయుడు, ప్రసన్న, లహరి, శ్రీకాంత్, సురేష్, యల్లాజీ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONLINE DEGREE

- Online Degreee / MBA Admissions Open in Govt. Univ. Failed or Discontinued Students Can Complete their Degree. Eligible for all Govt. Jobs. Ph : 7997296796 [V- 11670]

ONE SITTING

- One Sitting : 10th, Inter, Degree (All), PG (All), BBA, BCA, MBA, MCA, Dip. Engg., B.Tech, M.Tech, Dip. VET, Nursing, Pharmachy, B.Ed, Ph.D from Govt. Recog. Univs. Ph : 83417 74299 [V- 794478]

Real Estate

PLOT FOR LOAN

- PLOTS ON LOAN: VMRDA/VUDA ప్లాట్లు లోన్ సదుపాయముతో అమ్మకమునకు కలవు. ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, రెడీ టు కన్‌స్ట్రక్షన్, ఫోన్. 73308 11149 [V- 2809]

R/E WANTED

- ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40 వేల చదరపు అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం, సుజాతనగర్, పెందుర్తి పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తి గలవారు సంప్ర : 81799 79326 [V-10972]

Services

BUSINESS OFFER

- అద్భుతమైన వ్యాపార అవకాశం Smart work Change your life style achieve your dreams earn extra income P/F time, M/F / Rtd. వారు డబ్బులు సంపాదించాలని కోరిక పనిచేయడానికి తీరిక టపిక ఉన్నవారు ఫోన్ : 81064 61596 [V- 6321]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-788204]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర।। ✆ 99481 66555 [B-1193214]

SEPTIC TANK CLEAN

- సుధాకర్ సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని।।ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 98488 06516, 90149 03518 [V-2091]

Wanted

- కావలెను : ఫేషియల్ చేయుటకు స్త్రీ -1, బ్లౌజ్ మరియు శారీఫాల్స్ కుట్టుటకు టైలర్ -1, వంటమనిషి - 1, 50-50 పార్టనర్ షిప్‌పై గాని లేదా జీతంపైకాని కావలెను. ఫోన్ : 95819 83210 [V- 2095]
- Wanted Site Engineer and Supervisors, Qlf : B.E / B.Tech (Electrica & Civils) & Any Graduate Contact : 70329 02312 [V- 797281]
- సెక్యూరిటీ గార్డ్స్ (M) : వైజాగ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 12 గం।। డ్యూటీకి 10 వేలు నుంచి 12 వేలు వరకు. అర్హత : టెన్త్ పాస్. రూం ఫ్రీ. ఫోన్ : 77804 78285, 83092 89784 [V- 2088]
- హైదరాబాద్‌లో పనిచేయుటకు భార్యా, భర్తలు కావలెను. భర్త డ్రైవర్‌గా పనిచేయుటకు, భార్య ఇంటిపని, వంట పని చూసుకొనుటకు మంచి జీతం, వసతి సౌకర్యం ఇవ్వబడును. వంటరి మహిళకు ప్రాధాన్యత. సంప్ర।।✆ 91213 79494 [OA-78]
- మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221515]
- హైదరాబాదులో ఉద్యోగ అవకాశాలు M/F కేర్ టేకర్స్ కావలెను. Age:21-45, Salary:16-20 వేలు, భోజన వసతి ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు. ఆసక్తి కల వారు కింది నెంబర్‌కి కాల్ చేయండి. 8106628388 [G-877]
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K, ఏజెంట్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [HA-502]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

పలు రైళ్ల దారి మళ్లింపు

తాటిచెట్లపాలెం: ఈస్టర్న్ రైల్వే హౌరా డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రి నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల నిమిత్తం ఈ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లు దారిమళ్లిస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ డీసీఎం త్రిపాఠి తెలిపారు.

- ఈ నెల 17, 19, 22, 24, 26, 29 తేదీల్లో డిబ్రూఘడ్–కన్యాకుమారి (22504) వివేక్ ఎక్స్‌ప్రెస్ మళ్లించబడిన మార్గంలో వయా న్యూ ఫరక్కా, అజీమన్‌గంజ్, కత్వ, బండేల్, హౌరా, అండుల్ మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 16, 17, 19, 21, 23, 24, 26, 28 తేదీల్లో కన్యాకుమారి–డిబ్రూఘడ్(22503) వివేక్ ఎక్స్‌ప్రెస్ మళ్లించబడిన మార్గంలో వయా అండుల్, హౌరా, కత్వ, బండేల్, అజీమన్‌గంజ్, న్యూ ఫరక్కా మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 20న విశాఖపట్నం–రంగపర నార్త్ (08562) జనసాధారణ్ ఎక్స్‌ప్రెస్ మళ్లించబడిన మార్గంలో వయా అండుల్, హౌరా, కత్వ, బండేల్, అజీమన్‌గంజ్, న్యూ ఫరక్కా మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 22న రంగపరనార్త్–విశాఖపట్నం (08561) జనసాధారణ్ ఎక్స్‌ప్రెస్ మళ్లించబడిన మార్గంలో వయా న్యూ ఫరక్కా, అజీమన్‌గంజ్, కత్వ, బండేల్, హౌరా, అండుల్ మీదుగా నడుస్తుంది.

ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ప్రయోగాత్మక హాల్ట్

భువనేశ్వర్–బెంగళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 20వ తేదీ నుంచి కలుపరఘాట్ స్టేషన్‌లో ప్ర యోగాత్మకంగా తాత్కాలిక హాల్ట్ ఇచ్చారు. భువనేశ్వ ర్–బెంగళూరు (18463) ఎక్స్‌ప్రెస్ కలుపరఘాట్‌కు ఉదయం 6.36 గంటలకు చేరుకుని, అక్కడ నుంచి 6.38 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు–భువనేశ్వర్(18464) ఎక్స్‌ప్రెస్ కలుపర్‌ఘాట్‌కు సాయంత్రం 5.23 గంటలకు చేరుకుని, అక్కడ నుంచి 5.25గంటలకు బయల్దేరుతుంది.

పలు రైళ్లు రీషెడ్యూల్.

పలు లింక్ రైళ్లు ఆలస్యంగా చేరుకోవడం వల్ల ఆయా స్టేషన్ల నుంచి పలు రైళ్లు ఆలస్యంగా బయల్దేరినట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు.

- బెంగళూరులో బుధవారం ఉదయం 10.35 గంటలకు బయల్దేరాల్సిన బెంగళూరు–హౌరా(12864) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సుమారు 5.30 గంటలు ఆలస్యంగా సాయంత్రం 4 గంటలకు బయల్దేరింది.
- షాలిమర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.20 గంటలకు బయల్దేరాల్సిన షాలిమర్–సికింద్రాబాద్ (22849) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సుమారు 2 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 2.20 గంటలకు బయల్దేరింది.

వైభవంగా అష్టలక్ష్మి కల్యాణం



సీతంపేట: శ్రీలలితా పీఠంలో అష్టలక్ష్మి సమేత నారాయణ కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. లలితాపీఠంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అష్టపద్మ కుండాత్మక అష్టలక్ష్మి మహాయాగం ముగింపు సందర్భంగా బుధవారం ఉదయం పూర్ణాహుతి, సాయంత్రం అష్టలక్ష్మి కల్యాణం వైభవంగా జరిగింది. చాతుర్మాస దీక్షలో ఉన్న లలితాపీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి పర్యవేక్షణలో రుత్వికుల వేదమంత్రాల మధ్య అష్టలక్ష్మి అమ్మవార్లకు ఏకకాలంలో శ్రీమన్నారాయణులతో కల్యాణం శాస్త్రోక్తకంగా జరిపించారు. పీఠం దర్బార్ హాల్లో కల్యాణ వేదికపై సర్వాంగ సుందరంగా అలంకరించి స్థాపన చేసిన అష్టలక్ష్మి రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కుర్తాళపీఠ ఆస్థాన పండితులు మాచవోలు రమేష్‌శర్మ సారథ్యంలో అమ్మవార్ల కల్యాణంలోని ముఖ్య ఘట్టాలు సుముహూర్తం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు కళ్లకు కట్టినట్టు చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అష్టలక్ష్మి అమ్మవార్లకు ఏకకాలంలో నారాయణుడితో కల్యాణం, అధిక శ్రావణం, లలితాదేవి అమ్మవారి సన్నిధిలో జరగడం దేశంలోనే తొలిసారి అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతిస్వామిని, పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ వావాహనాలు సీజ్




గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్న సీజ్ చేసిన లారీ

పాయకరావుపేట : మండలంలో గల గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న వాహనాలు సీజ్ చేసినట్టు సీఐ పి.అప్పలరాజు తెలిపారు. గ్రావెల్ తవ్వుతున్న పొక్లెయిన్‌ను, గ్రావెల్ రవాణా చేస్తున్న లారీ, ట్రాక్టర్‌లను సీజ్ చేసినట్టు సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను మైన్స్ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు. అక్రమంగా గ్రావెల్ తవ్విన ప్రదేశాన్ని మైనింగ్ అధికారులు పరిశీలించినట్టు తెలిసింది.

ముగిసిన ఇంజినీరింగ్ ఆప్షన్ల గడువు

23న సీట్ల కేటాయింపు



ఆప్షన్ల ఎంపికలో విద్యార్థికి సహకరిస్తున్న అధ్యాపకుడు

మురళీనగర్: ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించి వెబ్ ఆప్షన్ల గడువు బుధవారం సాయంత్రంతో ముగిసింది. ఈ నెల 12వ తేదీ నుంచి ర్యాంకర్లు వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ కేంద్రాల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. వెబ్ ఆప్షన్ల నమోదులో విద్యార్థులకు సహకరించారు. ఈ నెల 23న సీట్లు కేటాయిస్తారు. అదే రోజు నుంచి 31వ తేదీ వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టు చేయాలి. సీటు కేటాయింపు నిర్ధారణ లెటర్, సెల్ఫ్ రిపోర్టులను డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత కాలేజీకి అందించాలని కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ కేడీవీ నరసింహారావు సూచించారు. రెండో విడత కౌన్సెలింగ్‌కు వెళ్లాలనుకునే వారు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు.

18న దివ్యాంగులకు ప్రత్యేక జాబ్‌మేళా

కంచరపాలెం: జిల్లా ఉపాధి కార్యాలయంలోని నేషనల్ కెరీర్ సర్వీస్ సెంటర్‌లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, యూత్ ఫర్ జాబ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 18న దివ్యాంగులకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారులు సీహెచ్ సుబ్బిరెడ్డి(క్లరికల్), కె.శాంతి(టెక్నికల్) ఓ ప్రకటనలో తెలిపారు. ఫైజర్ ఇండియా, ఏసియన్ పెయింట్స్, ఇండిగో ఎయిర్‌లైన్, వింధ్య ఇన్ఫో మీడియా, సెంట్రల్ ఫార్మసీ, బీపీసీఎల్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్, మాక్స్ ఫ్యాషన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్ ట్రెండ్స్ తదితర కంపెనీల్లో 475 ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు https://www.ncs.gov.in/లో పేర్లు నమోదు చేసుకుని.. ఆ రోజు 10 గంటల నుంచి జరిగే జాబ్‌మేళాకు హాజరుకావాలని కోరారు.

'రైల్వే' నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- పోలీస్, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ అధికారుల సమీక్షలో ఎస్పీ మురళీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లిటౌన్: రైల్వే ట్రాక్, రైల్ క్రాసింగ్‌లు, ఇంటర్ జంక్షన్ల వద్ద, ట్రైన్‌లు ఆగినప్పుడు దొంగతనాలు, నేరాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయని, వాటి నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం రాత్రి తన కార్యాలయంలో జిల్లా పోలీస్, జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విజిబుల్ పోలీసింగ్, హైవే మొబైల్ పెట్రోలింగ్, గస్తీలు నిర్వహించి, అలాంటి చర్యలను అడ్డుకోవచ్చన్నారు. రైల్వే క్రాసింగ్ పాయింట్ల వద్ద అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించడం, అవసరమైతే అరెస్టు చేసి నేరాల కట్టడికి కృషి చేయాలన్నారు.

తాడి, అనకాపల్లి, కశింకోట, యలమంచిలి, రేగుపాలెం, నర్సీపట్నం రోడ్డు, గుల్లిపాడు రైల్వేస్టేషన్లలో రాకపోకలు సాగించే ప్రయాణికుల భద్రత, రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్, పోలీసులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీసు అధికారులు హైవే పెట్రోలింగ్‌ను బలోపేతం చేసి, ఎక్కడైనా మార్గమధ్యంలో రైలు ఆగినట్లు, నెమ్మదిగా వెళ్తున్నట్లు సమాచారం ఉంటే, అక్కడ పెట్రోలింగ్ పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గస్తీ నిర్వహించే సిబ్బంది విధి నిర్వహణలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలన్నారు. విధులకు హాజరయ్యే ముందు సిబ్బందికి తగు సూచనలివ్వడం, విధులు ముగించిన తర్వాత సిబ్బంది అభిప్రాయాలను తెలుసుకుని, తద్వారా తగు చర్యలు తీసుకునేలా సీఐలు, ఎస్‌ఐలు సమీక్షించుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ(పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ(క్రైం) పి.సత్యనారాయణరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, డీఎస్పీ వి.సుబ్బరాజు, పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, వాల్తేరు డివిజన్ ఆర్పీఎఫ్ డీఎస్పీ చక్రధర్, విశాఖ జీఆర్‌పీ డీఎస్పీ బి.మోహనరావు, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్‌మూర్తి, పైడపునాయుడు, సీఐలు దాడి మోహనరావు, టి.రవికుమార్, అప్పన్నబాబు, పాయకరావుపేట ఎస్‌హెచ్‌వో అప్పలరాజు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

మెరుగైన తపాలా సేవలే లక్ష్యం

- ఏపీ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ రాములు

అనకాపల్లి రూరల్: ప్రజలకు మెరుగైన తపాలా సేవలను అందించడమే లక్ష్యంగా చిత్తశుద్ధితో సిబ్బంది పనిచేయాలని ఏపీ సర్కిల్ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ వి.రాములు ఆదేశించారు. తుమ్మపాల బంగార్రాజు కల్యాణ మండపంలో బుధవారం జరిగిన అనకాపల్లి తపాలా డివిజన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. తపాలా శాఖ ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని చెప్పారు. ముఖ్యంగా తపాలా బీమా, చిన్న మొత్తాల పొదుపు వంటి పథకాల బిజినెస్ పెంచాలని సూచించారు. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలను విస్తృతం చేయాలన్నారు. పార్శిళ్ల బట్వాడా విషయంలో సంతృప్తికరమైన సేవలందించాలని సూచించారు. అనకాపల్లి తపాలా డివిజన్ పరిధిలో బాగా పనిచేసిన పలువురు ఉద్యోగులకు ఆయన బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అనకాపల్లి తపాలా డివిజన్ సూపరింటెండెంట్ జనపాల ప్రసాద్‌బాబు,అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ సంజయ్ కుమార్ పాండా తదితరులు పాల్గొన్నారు.

ఉప్పవరంలో గొర్రె అపహరణ

- మళ్లీ పశువుల దొంగల హల్‌చల్..!

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల జంక్షన్ నుంచి జగన్నాథపురం మార్గంలో పశువుల దొంగల హల్‌చల్ కొనసాగుతోంది. కొద్ది రోజుల క్రితం జగన్నాథపురంలో పశువులు, కోళ్ల దొంగతనాలు స్థానికులకు కలవరం కలిగించడంతో మాటు వేసి దొంగలను పట్టుకున్న విషయం విదితమే. దొంగలు పట్టుబడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

అయితే తాజాగా ఉప్పవరంలో ఒక రైతుకు చెందిన గొర్రె అపహరణకు గురి కావడంతో మళ్లీ కలవరం మొదలైంది. ఈ విషయంలో పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి దొంగలను పట్టుకోవాలని బాధితులు కోరుతున్నారు.

సచివాలయాలే 'ఆధార్'ం

- అందుబాటులో ఆధార్ సవరణ, అప్‌డేట్ సేవలు
- నూతన జిల్లా పేరు మార్చుకునేందుకు అవకాశం
- ఏడు రకాల గుర్తింపు కార్డులతో సవరణలు

ఆధార్ అప్‌డేట్, కొత్త ఆధార్ నమోదు ఓ ప్రహసనం. ఓ రోజు ముందు బ్యాంక్/పోస్టాఫీసుకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. మరుసటి రోజు లైన్లో ఉండాలి. కొన్ని సార్లు సర్వర్ పనిచేయకపోతే మళ్లీ వెళ్లాలి. వీటన్నింటికీ చెక్ పెడుతూ ప్రభుత్వం సచివాలయాల్లోనే ఆధార్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. అనకాపల్లి పట్టణ, మండల పరిధిలోని అన్ని సచివాలయాల్లో ఇపుడీ సేవలు లభిస్తుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



సచివాలయ ఆధార్ శిబిరం ద్వారా సేవలు పొందుతున్న ప్రజలు

తుమ్మపాల: పోస్టాఫీసు, బ్యాంకుల్లో మాత్రమే అందించే ఆధార్ సేవలు ఇప్పుడు సచివాలయలకు చేరాయి. ఆధార్ కార్డుల్లో సవరణలు, కొత్త కార్డుల నమోదుకు గ్రామీణ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్వస్తి పలికేందుకు ప్రభుత్వం ఈ ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు అన్ని గ్రామ/వార్డు సచివాలయాల్లో సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఆధార్ అప్‌డేట్ క్యాంపులు నిర్వహిస్తోంది.

అన్ని సచివాలయాల్లోనూ ఏర్పాటు

నాలుగు దశల్లో అన్ని సచివాలయాల్లో ఆధార్ సేవలు అందించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాది చివరలో ప్రారంభించి ఒక్కో సచివాలయంలో ఒక్కో రోజు చొప్పున దశల వారీగా సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించారు. ప్రజలకు ఆధార్ అప్‌డేట్, తప్పుల సవరణ, కొత్త కార్డుల నమోదు వంటి అనేక సేవలను అందిస్తున్నారు. అనకాపల్లి పట్టణం(జీవీఎంసీ) పరిధిలో 26, మండల పరిధిలో 29 సచివాలయాలు ఉన్నాయి. కొన్ని సామూహిక ప్రాంతాల్లో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజల చెంతకు వెళ్లి మరీ ఆధార్ సేవలు అందిస్తున్నారు. అన్ని సచివాలయాల్లో ప్రస్తుతం ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

జిల్లా పేరు మార్పునకు అవకాశం

జిల్లాల విభజన అనంతరం అడ్రస్ మార్పులు చేసుకోవాల్సిన వారి సంఖ్య లక్షల్లో ఉంది. నూతన జిల్లా అనకాపల్లి పేరును ప్రతి ఒక్కరి ఆధార్ కార్డులో నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. గతంలో విశాఖ జిల్లాగా ఉండటంతో దాన్ని తొలగించి నూతన జిల్లా అనకాపల్లి పేరును చేర్చేందుకు పోస్టాఫీసులు, బ్యాంకుల్లో క్యూలు కట్టాల్సిన పని లేదు. నేరుగా గ్రామ/వార్డు సచివాలయానికి వెళ్లి ఉచితంగానే ఈ మార్పులు చేసుకోవచ్చు.

ఏడు గుర్తింపు కార్డులతో సవరణలు

ఆధార్‌లో తప్పుల సవరణకు ప్రాథమికంగా ఏడు రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదాన్ని సమర్పించాలి. 2010 నుంచి 2016 వరకు ఆధార్ మార్పులు చేసుకోని వారు ఇప్పుడు తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి. వివిధ తప్పుల సవరణలు, కొత్త కార్డుల నమోదునూ ఇక్కడి నుంచే చేసుకోవచ్చు. వీరు గుర్తింపు పత్రాలుగా పాన్ కార్డు, ఓటర్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పదవ తరగతి మార్క్స్ కాపీ, యూఐడీఏఐ గుర్తింపు కలిగిన పత్రంలో గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ, గ్యాస్ బుక్, గ్రూప్-ఏ అధికారి ధ్రువీకరించిన పత్రం, ఆస్తి పన్ను పుస్తకం జెరాక్స్‌లను సమర్పించి ఆధార్ అప్‌డేట్ చేసుకోవచ్చు.

బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకున్నా



2010 నుంచి 2016 మధ్యలో నా ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్‌డేడ్ చేసుకోలేదు. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే జగనన్న విద్యా దీవెన నిలిచిపోయే అవకాశం ఉందని మా కాలేజీ సిబ్బంది చెప్పారు. దీంతో కాలేజీకి సెలవుపెట్టి బ్యాంకుకు వెళ్లి ఓ పూటంతా ఉన్నా. బయోమెట్రిక్ అప్‌డేట్ అవ్వట్లేదన్నారు. సచివాలయానికి వెళ్లి, అడిగితే తక్షణమే అప్‌డేట్ చేశారు.

– జి.మోహన్, అనకాపల్లి

మా సచివాలయంలోనే ఆధార్ మార్పునకు అవకాశం



ఆధార్ కార్డులో తప్పులు సవరణకు మా సచివాలయంలోనే అవకాశమిచ్చారు. జిల్లా పేరు విశాఖపట్నం స్థానంలో అనకాపల్లిగా మార్చుకున్నాను. గతంలో బ్యాంకుకు వెళ్లి ముందు రోజు దరఖాస్తు ఇస్తే, మరుసటి రోజులు క్యూలో చాలాసేపు నిలబడాల్సి వచ్చేది. ఇప్పుడు పట్టణానికి వెళ్లాల్సిన పనిలేకుండా, మా ఊరి సచివాలయంలోనే పని పూర్తయింది.

– కంపర చందు, విద్యార్థి, రేబాక

అందరికీ అందుబాటులో..



సచివాలయాల ద్వారా ఆధార్ సేవలను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చాం. ఇటీవల జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో కూడా ప్రత్యేక శిబిరాలను నిర్వహించి ఆధార్ సేవలు అందించాం. ప్రతి రోజు సచివాలయాల్లో ఆధార్ మార్పులకు అవకాశం కల్పిస్తున్నాం. ఎలాంటి సవరణలైనా సచివాలయాల్లో చేసుకోవచ్చు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

– కె.వి.నరసింహారావు, ఎంపీడీవో, అనకాపల్లి

శరవేగంగా సంపతిపురం

జగనన్న లేఅవుట్ పనులు

- మంత్రి అమర్‌నాథ్ హామీతో లబ్ధిదారుల్లో ఆనందం



సంపతిపురంలో జగనన్న లేఅవుట్ పనులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

అనకాపల్లి రూరల్: టీడీపీ నేతల కుట్రతో ఎంతో కాలంగా నిలిచిపోయిన సంపతిపురం జగనన్న లేఅవుట్ పనుల్లో కదలిక వచ్చింది. ఇక్కడ లేఅవుట్ ఏర్పాటును స్థానిక టీడీపీ నేతలు ఫిర్యాదులు, కోర్టు కేసులతో ఇన్ని రోజులూ అడ్డుకున్నారు. ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు ఇవ్వకుండా ఆటంకాలు కల్పించారు. ఎట్టకేలకు రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆదేశంతో ఇక్కడ జగనన్న లేఅవుట్ పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల సంపతిపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన మంత్రికి లబ్ధిదారులు ఇళ్ల స్థలాల కోసం మొరపెట్టుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులతో మాట్లాడి నిరుపేదలకు స్థలాలిచ్చే పనిని తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. దీంతో బుధవారం గ్రామం సమీపంలో సర్వే నెం.72లో లేఅవుట్ స్థలాన్ని రెవెన్యూ అధికారులు చదును చేయించారు. ఆర్‌ఐ రమేష్, సర్వేయర్ వర్మ, వీఆర్వో శ్రీనివాస్‌లు ఇక్కడి లేఅవుట్‌ను సెంటున్నర చొప్పున ప్లాట్లుగా వేసి మార్కింగ్ చేశారు. ఈ మేరకు హద్దులుగా రాళ్లను ఏర్పాటు చేశారు. ఈ పనులను గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేతలు పల్లా శ్రీను, బర్నికాన రాము, పోతల శేఖర్, కలవలపల్లి లోవరాజు, బర్నికాన శ్రీను, ఉరుకుటి వీరునాయుడు దగ్గరుండి పర్యవేక్షించారు. ఇదే గ్రామంలో సర్వే నెం.2లో సుమారు 60 మందికి, సర్వే నెం.159లో 100 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్టు పల్లా శ్రీను తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ గ్రామానికి చెందిన జగనన్న లేఅవుట్ పనులు కార్యరూపం దాల్చడంపై లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సమస్య తక్షణ పరిష్కారానికి చొరవ తీసుకున్న మంత్రి అమర్‌నాథ్‌కు కృతజ్ఞతలు చెబుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై ఎంపీపీ ఆగ్రహం



గుండాల కూడలి అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్లు పరిశీలిస్తున్న ఎంపీపీ సూరిబాబు, అధికారులు

అనకాపల్లి రూరల్: మండలంలోని తుమ్మపాల పంచాయతీ పరిధి గుండాల నాలుగో నెంబరు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ గొర్లి సూరిబాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ నెల 10 నుంచి 16 వరకూ పిల్లల హాజరు నమోదు చేయకపోవడాన్ని గుర్తించిన ఎంపీపీ, కేంద్రాన్ని నిర్వహిస్తున్న కార్యకర్తను ప్రశ్నించారు. సరకు నిల్వల్లో తేడాలుండటంతో సంబంధిత పర్యవేక్షక అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రస్తుతం ఉన్న చోటు నుంచి, గుండాల ప్రధాన రహదారి పక్కనున్న వేరే భవనంలోకి మార్చాల్సిందిగా అధికారులను సూచించారు. ఎంపీపీ వెంట ఈవోపీఆర్డీ కె.ధర్మారావు, వైస్ ఎంపీపీ విల్లూరి సూర్యకుమారి, విల్లూరి చంద్రశేఖర్, మార్టూరు సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, గ్రామ పంచాయతీ ఈవో కె.శ్రీనివాసరావులు ఉన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులతో రామారావు, ఆలయ కమిటీ సభ్యులు

అనకాపల్లిటౌన్: విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని రోటరీ క్లబ్ మాజీ గవర్నర్, చార్టెడ్ అకౌంటెంట్ మడిపల్లి రామారావు అన్నారు. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని బుధవారం 200 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యకా పరమేశ్వరి దేవస్థాన సంఘం ఇస్తున్న స్కాలర్‌షిప్‌లకు తన మామ గ్రంధి హనుమంతరావు పేరిట రూ.50 వేలు ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. అంతకుముందు ఆయన కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు రామారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- ఎన్టీపీసీ జీజీఎం సిన్హా



దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో మొక్కలు నాటుతున్న జీజీఎం సిన్హా

పరవాడ: నా మట్టి–నా దేశం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సింహాద్రి ఎన్టీపీసీ జీజీఎం అజయ్ కుమార్ సిన్హా పిలుపునిచ్చారు. దీపాంజలినగర్ టౌన్‌షిప్‌లో నామట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జీజీఎం సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం విరివిగా మొక్కలు నాటాలని కోరారు. నామట్టి– నాదేశం కార్యక్రమంలో భాగంగా పరవాడ, ముత్యాలమ్మపాలెం, నాయుడుపాలెం, కలపాక, వాడచీపురుపల్లి, వెన్నలపాలెం, తిక్కవానిపాలెం, రావాడ గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటడానికి చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో దీపిక లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజూ సిన్హా, సీజీఎం గోవిందరాజన్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండర్ ప్రభాకర్, సీఎస్సార్ ఉన్నతాధికారి ప్రకాశరావు, అధికారులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా సర్వే



ప్రజా సంఘాల నేతలతో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

అనకాపల్లిటౌన్: ఓటర్ల జాబితాలో ఎక్కడైనా మార్పులు, చేర్పులు ఉంటే తక్షణమే బీఎల్వోలకు తెలియజేయాలని ఆర్డీవో ఏజే చిన్నికృష్ణ అన్నారు. తన కార్యాలయంలో బుధవారం ప్రజా సంఘాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఓటరు సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ బీఎల్వోల పనితీరును ఆకస్మిక తనిఖీల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఈ నెల 21తో ఇంటింటా ఓటరు సర్వే ప్రక్రియ ముగుస్తుందన్నారు. అనంతరం ఓటర్ల ముసాయిదా జాబితాను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈలోగా ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు కొణతాల హరనాథబాబు, ఐ.ఆర్.గంగాధర్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ గౌతు లచ్చన్న జయంతి



సర్దార్ గౌతు లచ్చన్న చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్మీ మహిళా జవాన్ మానస

కశింకోట: మండలంలోని పల్లపు సోమవరం గ్రామంలో ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఆర్మీ మహిళా జవాన్ కంతపురెడ్డి మానస పూలమాల వేసి నివాళులర్పించారు. సర్దార్ సేవలను పలువురు వక్తలు ప్రస్తుతించారు. ఉప్పు సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా రాష్ట్రంలో ఆయన చేపట్టిన ఉద్యమాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాలకు చిరస్మరణీయుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గొంతిన శ్రీనివాసరావు, కర్రి దుర్గినాయుడు, పాల సంఘం అధ్యక్షుడు గూడెపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ–పంట నమోదుతో బహుళ ప్రయోజనాలు



మునగపాకలో ఈ-పంట నమోదు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు

మునగపాక : ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు కోరారు. మునగపాకలోని ములబంద గోడీ ప్రాంతంలో వరి నారుమళ్లను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ-పంట నమోదు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఏ విస్తీర్ణంలో ఎంత మేర ఎటువంటి పంటలు వేస్తున్నారనే వివరాలను స్థానిక అధికారులు అప్‌లోడ్ చేస్తారన్నారు. ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందన్నారు. ఈ-పంట నమోదు చేసుకోకుంటే ప్రభుత్వం నుంచి సాయం అందదని తెలిపారు. వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ఉడుపులు చేసే ముందు నారు చివర్లను తుంచడం ద్వారా ఎదుగుదల కనిపిస్తుందని, అలాగే ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాయితీపై రైతులకు ఎరువులు,విత్తనాలు అందజేస్తున్నామన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి సీహెచ్.జ్యోత్స్నకుమారి, వీఏఏలు సింధూజ, పవన్‌కుమార్, రైతు సంఘ అధ్యక్షులు మహేష్, రైతులు బొడ్డేడ రామునాయుడు, దాడి శివ, సూరిశెట్టి రామునాయుడు, బొడ్డేడ శివ పాల్గొన్నారు.

మొక్కలతోనే కాలుష్య నియంత్రణ



గ్రామస్తులకు మొక్కలు అందజేస్తున్న వెంకటరావు

సబ్బవరం: గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్టు సేవలు అభినందనీయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండలంలోని అంతకాపల్లి గ్రామంలో పచ్చదనం–కాలుష్యనివారణ–ఆరోగ్యం అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం చేపట్టిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ట్రస్టు ద్వారా చుట్టు పక్కల గ్రామాలతో పాటు మన్యం ప్రాంతంలో సైతం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్టు చైర్మెన్ విజయకుమార్‌ను అభినందించారు. అలాగే హత్తుకునే చేతులు కార్యక్రమంలో భాగంగా 30 మందికి నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ట్రస్టు చైర్మన్ విజయ కుమార్,ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు, మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడు బాబు,వార్డు మెంబర్ ఒమ్మి కోటి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని ఐవోసీ గ్యాస్ లారీ డ్రైవర్ల ఆందోళన



ఐవోసీ వద్ద ఆందోళన చేస్తున్న గ్యాస్ లారీల డ్రైవర్లు, సీఐటీయూ నాయకులు

పరవాడ: తమకు వేతనాలు పెంచాలని ఐవోసీ గ్యాస్ లారీల డ్రైవర్లు బుధవారం ఐవోసీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గ్యాస్ లారీ డ్రైవర్లు, కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడంతో పాటు హెల్త్ కార్డులు రెన్యువల్ చేయాలని కోరారు. డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడానికి యాజమాన్యం తక్షణమే చర్యలు చేపట్టాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.సూరిబాబు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, దేముడు, తాతారావు పాల్గొన్నారు.

పాడిరైతులకు అండగా ప్రభుత్వం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల
- ఉత్సాహంగా లేగదూడల ప్రదర్శన



లేగ దూడల ప్రదర్శనను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు

సబ్బవరం: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని పాడి రైతులు మరింత అభివృద్ధి సాధించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు అన్నారు. మండలంలోని రావలమ్మపాలెంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన లేగదూడల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలైన లేగదూడల పెంపకం ద్వారా పాడి పరిశ్రమను లాభదాయకంగా మార్చుకోవచ్చన్నారు. అందుకు పాడి రైతులకు లేగ దూడల పెంపకంపై అవగాహన అవసరమన్నారు.

విజేతలు వీరే

లేగదూడల ప్రదర్శన పోటీల్లో సబ్బవరం అప్పలనాయుడుకు చెందిన లేగదూడ ప్రథమ స్థానంలో నిలిచింది. గెద్దం సత్యనారాయణకు చెందిన లేగదూడ ద్వితీయ స్థానంలో, సబ్బవరపు అక్కునాయుడుకు చెందిన లేగదూడ తృతీయ స్థానంలో నిలిచాయి. ఎర్రంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.ప్రసాదరావు, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ బి. రామ్‌మోహన్, ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకురాలు డాక్టర్ కె. ఉషా కుమారి, డాక్టర్ భాను బాబు,డాక్టర్ బి. సంధ్య, అంతకాపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ జి. అరుణ, గుల్లేపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్. సౌజన్య,ఉప సర్పంచ్ గొర్లి అప్పారావు,మాజీ సర్పంచ్ సబ్బవరపు దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాజ్‌పేయికి ఘన నివాళి



వాజ్‌పేయి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు

అనకాపల్లిటౌన్: భారత మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక రింగ్‌రోడ్డు వద్ద అబ్దుల్ కలాం సేవాసంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘ వ్యవస్థాపకుడు అల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వాజ్‌పేయి పాలనలో దేశ ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు అమలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు బండి అప్పారావు, వాసుపల్లి తాతయ్యలు, బొబ్బిలి గోవిందరాజు, మడగ అప్పారావు, పిట్ట సూర్యారావు పాల్గొన్నారు.

సూక్ష్మ రుణ పత్రాల పంపిణీ



మంజూరైన రుణ పత్రాలను అందిస్తున్న మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ

కశింకోట: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలతో జీవనోపాధి మెరుగుపరచుకోవాలని వెలుగు ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు కోరారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో బుధవారం తాళ్లపాలెం, నూతలగుంటపాలెం శివారు అచ్యుతాపురం స్వయం సహాయక సంఘాలకు సూక్ష్మ రుణ ప్రణాళికలో మంజూరైన రూ.10 లక్షల రుణ పత్రాలను సమాఖ్య అధ్యక్షురాలు కూండ్రపు అరుణ అందించారు. సమాఖ్య సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీసీలు శ్రీను, రామకృష్ణ, వీవోఏలు నాగేష్, రూప తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనకాపల్లిటౌన్: జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా గురువారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇనపకొట్టు నాగేశ్వరరావు ఏరియా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా, పూడిమడక రామాలయం వీధి, విజయా మెడికల్ సెంటర్ ప్రాంతం, పవన్ సిటీ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు దీన్ని గమనించి, తమకు సహకరించాల్సిందిగా కోరారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు బుధవారం 197 బెల్లం దిమ్మలు వచ్చాయి..

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,080	4,310
రెండో రకం	4,000	4,070
మూడోరకం	3,900	3,980

అనకాపల్లి సినిమాలు

బేబి	రాజా
భోళాశంకర్	సత్యనారాయణ స్క్రీన్-1
ఉస్తాద్	సత్యనారాయణ స్క్రీన్-2
జైలర్	షిర్డిసాయి
భోళాశంకర్	పర్తిసాయి
భోళాశంకర్	వెంకటేశ్వర
భోళాశంకర్	శ్రీసత్య
బ్రో	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 21 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-5 యూనిట్లు, ఓ పాజిటివ్-13 యూనిట్లు, ఏబీ పాజిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం 243 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 223 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
BAJAJ MAXIMA DIESEL BS VI
2022 MODEL AP39 UE 2789
Cell : 99594 47962
9-2-20, Near Railway Station
Ring Road, ANAKAPALLE.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

అనకాపల్లి జిల్లా సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్
బి.చంద్రశేఖర్ – ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, అనకాపల్లి
లావణ్య – ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, యలమంచిలి
గౌరేసు – ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, చోడవరం
ఎస్.సుబ్బారావు – ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, నర్సీపట్నం
మరియు డివిజన్ సిబ్బంది

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి : 9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com